క్లుప్తంగా

అన్నదానం



స్టేషన్‌ఘన్‌పూర్: జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ జన్మదినం సందర్భంగా జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ గాదె పృథ్వీ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలో శనివారం అన్నదానం చేపట్టారు. ముందుగా స్థానిక తిరుమలనాథ స్వామి దేవాలయంలో జనసేనాని పవన్‌కల్యాణ్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం స్థానిక బస్టాండ్ సమీపాన అంబేద్కర్ సెంటర్ వద్ద అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.నాయకులు పులిగిల్ల సైదులుయాదవ్, బాషబోయిన సమ్మయ్య, మునిగాల పవన్, మహమ్మద్ రజాక్, గాదె విజయ్, పోలె ప్రశాంత్, రాజేష్‌యాదవ్, సాయి, ప్రశాంత్‌రెడ్డి, సంజయ్, బన్నీ, నిఖిల్, నరేష్ పాల్గొన్నారు.

'పల్లా'ను కలిసిన నాయకులు



బచ్చన్నపేట: ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని శనివారం హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో పలువురు మండల నాయకులు కలిశారు. ఎంపీటీసీ కర్నాల వేణుగోపాల్, బీఆర్ఎస్ నాయకులు వేముల సాగర్‌గౌడ్, నాచగోని సిద్దులు, నాగరాజు, ఆముదాల ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

జనగామ రూరల్: స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం తెలంగాణ స్వీపర్ల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే.. పార్ట్ టైం స్వీపర్లను ఫుల్ టైంగా మార్చాలని వినతిపత్రంపై సంతకం చేయగా.. దానిని వారు కలెక్టరేట్‌లో అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అంజయ్య, స్వీపర్లు లాలు నాయక్, నర్సింగరావు, ప్రమీల, వీరలక్ష్మి, రాములు, భాస్కర్, అయోధ్య ఉన్నారు.

స్వాతంత్య్ర సమరయోధుల మృతి

దేవరుప్పుల: మండల పరిధి నీర్మాల గ్రామానికి చెందిన స్వాతంత్య్ర సమరయోధులు లేగ అహల్య, కాడబోయిన మేనమ్మ శనివారం మృతి చెందారు. ఇరువురి కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు ఉప్పల సురేష్‌బాబు పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గండేపల్లి యాకయ్య కాసాని ఎర్రయ్య కొండ మల్లారెడ్డి సింగారం నరసింహ పాల్గొన్నారు. పలు పార్టీలు, సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు సంతాపం తెలిపారు. సింగారపు రమేష్, పల్లా భార్గవిసుందర్‌రామిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మేడ కళ్యాణివెంకటేష్, కొత్త జలందర్‌రెడ్డి, నల్ల శ్రీరాములు, కృష్ణమూర్తి, గణేష్, చింతల రవీందర్‌రెడ్డి, లేగ రామ్మోహన్‌రెడ్డి, మల్లారెడ్డి, చంద్రమౌళి ఉన్నారు.

ఆర్థికసాయం

జనగామ: పట్టణంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు సజ్జ శివప్రసాద్‌కు బీఆర్ఎస్ పార్టీ తరఫున ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థికసాయాన్ని అందజేసినట్లు జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి తెలిపారు. శనివారం పీఏసీఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున లింగయ్య, ఎంపీపీ మేకల కళింగ రాజు, బీఆర్ఎస్ మాజీ పట్టణ అధ్యక్షులు బండ యాదగిరిరెడ్డి కలిసి ఆయన యువకున్ని పరామర్శించారు. జనగామ మార్కెట్ డైరెక్టర్ సేవెళ్ళి మధు, కౌన్సిలర్ పేర్ని స్వరూప, నాయకులు పాను గంటి ప్రవీణ్ పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట: మండలంలోని కొన్నెలో ఇటీవల మృతి చెందిన చెవుల నర్సయ్య, చెవుల కృష్ణమూర్తి ఇద్దరూ అన్నదమ్ములు ఒకే వారంలో మృతి చెందారని తెలియడంతో పలువురు నాయకులు వారి కుటుంబాలకు ఆర్థిక సాయాన్ని అందించారు. శనివారం బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య పంపించిన ఆర్థిక సహాయాన్ని పలువురు నాయకులు అందించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వంచ వెంకట్‌రెడ్డి, నాయకులు పిట్టల ఇస్తారి, గుత్తి సిద్దిరాములు, అంబాల శ్రీనివాస్, వేముల పోశయ్య, చొప్పరి యాదగిరి పాల్గొన్నారు.

జెడ్పీ సూపరింటెండెంట్ కుటుంబానికి..

జనగామ రూరల్: జెడ్పీ కార్యాలయంలోని సూపరింటెండెంట్ ఇటీవల అంబటి వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మృతి చెందారు. కాగా, మృతదేహాన్ని శనివారం జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి ఎంపీపీ మేకల కళింగ రాజు నివాళులర్పించారు. పంచాయతీ రాజ్ శాఖ మినిస్టీరియల్ సంఘం కుటుంబానికి రూ.75 వేల ఆర్థిక సాయం అందజేశారు.

మృతుడి కుటుంబానికి..

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన ఉమ్మగోని బిక్షపతి అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందగా వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి శనివారం మృతదేహాన్ని సందర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. బాధిత కుటుంబానికి రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు.

వైఎస్సార్‌కు ఘన నివాళి



జనగామ: నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌టీపీ రాష్ట్ర నాయకుడు ప్రవీణ్



పాలకుర్తి: ఈరవెన్నులో..



బచ్చన్నపేట: నివాళులర్పిస్తున్న నాయకులు



దేవరుప్పుల: పండ్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌టీపీ నాయకులు

ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి చిరస్మరణీయుడని కాంగ్రెస్ నాయకులు అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహాలు , చిత్రపటాలకు పూలదండలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ అమర్‌హై అంటూ నినాదాలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



జనగామ: గిర్నిగడ్డలో మహానేతకు నివాళులర్పిస్తున్న పొన్నాల వర్గీయులు



జఫర్‌గఢ్‌లో పండ్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



జనగామ: వైఎస్సార్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



చిల్పూరు: చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జిల్లా నాయకుడు శ్రీనివాస్



రఘునాథపల్లి: కంచనపల్లిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



స్టేషన్‌ఘన్‌పూర్: వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

చిరస్మరణీయుడు వైఎస్ఆర్..

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి

జనగామ: సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేసి, భౌతికంగా మన మధ్య లేకున్నా కోట్లాది మంది ప్రజల హృదయాల్లో పదిలంగా ఉన్న వైఎస్సార్ ఎప్పటికీ చిరస్మరణీయుడని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. మహానేత, దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని శనివారం జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్, వైఎస్సార్‌టీపీ నాయకులు, అభిమానులు ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు వేర్వేరుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కొమ్మూరి మాట్లాడుతూ వైఎస్సార్ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని, ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రతి పేదకు ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్యం అందించారని పేర్కొన్నారు. దయాకర్‌రెడ్డి, జిల్లెల్ల సిద్దారెడ్డి, ఉడత రవియాదవ్, మేడ శ్రీనివాస్, బనుక శివరాజ్‌యాదవ్, నర్సిరెడ్డి, బాలరాజు, సిద్ధయ్య, ఆలేటి సిద్దిరాములు, నర్సింగరావు, కల్యాణి ఉన్నారు.

పొన్నాల కార్యాలయంలో..

టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు జనగామ కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక గిర్నిగడ్డలోని వైఎస్సార్ విగ్రహానికి పట్టణ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, సీనియర్ నాయకులు తోట సత్యం పూలమాల వేసి నివాళులర్పించారు. బడికె ఇందిర, కొన్నె మహేందర్‌రెడ్డి, కృష్ణ స్వామి, పిన్నింటి నారాయణరెడ్డి, మల్లేష్, ప్రవీణ్, జాఫర్ షరీఫ్, ఎండీ.మాజిద్, కట్టకృష్ణ, శ్రీనివాస్, సర్వర్, శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే వైఎస్సార్ టీపీ రాష్ట్ర నాయకులు బొడ్డు ప్రవీణ్ నివాళులర్పించారు.

కులవృత్తులకు కొండంత అండ

నర్మెట: పలు సంక్షేమ పథకాల అమలుతో బడుగు బలహీన వర్గాలకు భరోసా కల్పించిన సీఎం కేసీఆర్ కులవృత్తులవారికి కొండంత అండగా నిలిచారని ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్ అన్నారు. చేనేత మిత్ర పథకం అమలు చేస్తూ అర్హులైన నేతన్నల ఖాతాల్లో రూ. 3 వేలు జమచేసిన సందర్భంగా మండల కేంద్రంలోని చౌరస్తాలో కేసీఆర్ చిత్రపటానికి శనివారం క్షీరాభిషేకం చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ ఎండి



క్షీరాభిషేకం చేస్తున్న ప్రజాప్రతినిధులు

గౌస్, పార్టీ మండల కోఆర్డినేటర్ నీరటి సుధాకర్, సర్పంచ్ ఆమెడపు కమలాకర్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు నక్కల రవి, సీనియర్ నాయకులు ఇట్టబోయిన రమేష్, గాదెర ప్రభాకర్, బెడదం సుధాకర్, పిట్టల రాజు, నేతన్నలు బొడ్డు సుదాకర్, శ్రీహరి, కొండం బాలయ్య, వీరమల్లు, రాజు, అంజయ్య, శ్రీనివాస్, పోశెట్టి, హరిప్రసాద్ పాల్గొన్నారు.

నేడు మినీ ఇండోర్ స్టేడియం ప్రారంభం

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని శివునిపల్లి శివారు జఫర్‌గడ్ వెళ్లే రోడ్డులో రాష్ట్ర ప్రభుత్వం క్రీడల మంత్రిత్వ శాఖ ద్వారా నూతనంగా నిర్మించిన మినీ ఇండోర్ స్టేడియాన్ని ఆదివారం ప్రారంభించనున్నట్లు జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి తెలిపారు. ఈ మేరకు శనివారం స్టేడియం వద్ద ఆయన విలేకర్లతో మాట్లాడారు. రూ.2.60 కోట్లతో చేపట్టిన మినీ ఇండోర్ స్టేడియం పనులు పూర్తయ్యాయని, ఉదయం 11 గంటలకు ప్రారంభోత్స



మాట్లాడుతున్న రవి

వానికి ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య హాజరవుతున్నారని తెలిపారు. గణేష్, గట్టయ్య, మోటం ప్రభాకర్, పీఈటీలు రాజు, ప్రమోద్‌రెడ్డి ఉన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం

రఘునాథపల్లి: పాలకవర్గాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రాపర్తి రాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ధరల పెరుగుదల, ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ నెల 6 వరకు గ్రామాల్లో, 7న మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. 10వ తేదీ నుంచి 17 వరకు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించనున్న నేపథ్యంలో చివరి రోజు జన సమీకరణ చేయాలని పిలుపు నిచ్చారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బుక్క చందునాయక్, పొదల నాగ



మాట్లాడుతున్న రాపర్తి రాజు

రాజు, మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, కడారి ఐలయ్య, శాగ సాంబరాజు, కావటి మహేందర్, అరూరి లక్ష్మయ్య, బండ్ల గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

జఫర్‌గఢ్: బీజేపీ ద్వారానే తెలంగాణ రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు బొజ్జపల్లి సుభాష్ పేర్కొన్నారు. మేరీ మిట్టీ మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా పార్టీ మండల అధ్యక్షుడు తౌటి సురేష్‌గౌడ్ నేతృత్వంలో మండల కేంద్రంలో అజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాన్ని రెండో రోజు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పార్టీ రాష్ట్ర నాయకుడు బొజ్జపల్లి సుభాష్ హాజరైనారు. అనంతరం ఇంటింటికి వెళ్లి మట్టిని సేకరించే కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ నాయకులు బుర్ర తిరుపతిగౌడ్, కొరుకోప్పుల నాగేష్‌గౌడ్, పల్లా దయాకర్, ఇల్లందుల సారయ్య, కట్ట సరేందర్, పవన్‌యాదవ్ పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో ఇంటింటా మట్టి సేకరణ

లింగాలఘణపురం: ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేపట్టిన మేరా మిట్టీ మేరా దేశ్ కార్యక్రమంలో శనివారం బీజేపీ మండల అధ్యక్షుడు సంపత్ ఆధ్వర్యంలో ఇంటింటికి మట్టి సేకరించారు. ఈ సందర్భంగా



జఫర్‌గఢ్: ఇంటింటా కార్యక్రమంలో సుభాష్

బీజేపీ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ ఢిల్లీలోని గేట్‌వే ఆఫ్ ఇండియా వద్ద నిర్మించే అమరవీరుల స్తూపం కోసం దేశంలోని అన్ని గ్రామాల నుంచి ఇంటింటికి పిడికెడు మట్టి సేకరించడం జరుగుతుందని, అందులో భాగంగా కలశం ఏర్పాటు చేసి పూజలు నిర్వహించి లింగాలఘణపురం, బండ్లగూడెంలో మట్టి సేకరించడం జరిగిందన్నారు. శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ కేమిడి నాగరాజు, మండల ఉపాధ్యక్షుడు బాబురావు, దయాకర్‌రెడ్డి, బీసీ మోర్చా అధ్యక్షుడు సతీష్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు ఉపేందర్, యాకేష్, నాగరాజు, ఆదిత్య, పరశురాములు, సందీప్ పాల్గొన్నారు.

గణేశ్ మండప నిర్మాణానికి భూమి పూజ

నర్మెట: మండల కేంద్రంలోని ఎల్లమ్మ బజార్‌లో గణేష్ మండప నిర్మాణానికి శనివారం సర్పంచ్ ఆమెడపు కమలాకర్‌రెడ్డి భూమిపూజ నిర్వహించి రూ. 50 వేలు విరాళం అందజేశారు. గత 30 ఏళ్లుగా ఎల్లమ్మ బజార్ యూత్ సభ్యులు ప్రతీ ఏటా గణపతి నవరాత్రోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా మండప నిర్మాణానికి పూనుకోగా సర్పంచ్ తనవంతుగా విరాళం అందజేయడంతో యూత్ సభ్యులు, వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్, పీఏసీఎస్ డైరెక్టర్ గోపగోని శోభా సుధర్శన్, వీఓ అధ్యక్షురాలు



విరాళం అందజేస్తున్న సర్పంచ్ కమలాకర్‌రెడ్డి

ఆమెడపు గీత, పులి రాజు, కిరణ్ కుమార్‌రెడ్డి, అంజిరెడ్డి, రాజిరెడ్డి, బోయిని లింగం, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

ఓటు వజ్రాయుధం

జఫర్‌గఢ్: ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని స్థానిక తహసీల్దార్ ఆంజనేయులు పేర్కొన్నారు. మండలంలోని తిడుగు గ్రామంలో ఓటరు నమోదు కేంద్రాన్ని తహసీల్దార్ ఆంజనేయులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు విలువను తెలుసుకోవాలన్నారు. 18 ఏళ్లు నిండిన యువత ఓటు హక్కు పొందాలన్నారు. ఇప్పటి వరకు ఓటరు లిస్టులో పేరు నమోదు కాని వారు ఉంటే వెంటనే తమ పేరును నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ అనిల్‌బాబు, బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులను ఓటర్లుగా నమోదు చేయాలి

రఘునాథపల్లి: 18 ఏళ్లు నిండిన అర్హులైన యువతీ యువకులను ఓటర్లుగా నమోదు చేయాలని తహసీల్దార్ పురం యుగేందర్ బీఎల్ఓలకు సూచించారు. శనివారం మండలంలోని నిడిగొండ, శ్రీమన్నారాయణపురం, కన్నాయపల్లి పోలింగ్ స్టేషన్‌లలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. కొత్త ఓటర్ల నమోదు, సవరణపై బీఎల్ఓలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా



రఘునాథపల్లి: ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

తహసీల్దార్ మాట్లాడుతూ ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం బీఎల్ఓలు పోలింగ్ స్టేషన్‌లలో అందుబాటులో ఉంటారన్నారు. ఫారం 6లో ఓటరు నమోదు, ఫారం 8లో సవరణలు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని తహసీల్దార్ సూచించారు.

బచ్చన్నపేట: 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ విశాలాక్షి అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాల ఓటు నమోదు కేంద్రాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నాటికి అర్హత కలిగిన వారందరూ ఓటు నమోదు చేసుకోవాలని అన్నారు. ఆర్ఐలు భగత్‌రెడ్డి, ఆంద్రయ్య, బీఎల్ఓలు, పాల్గొన్నారు.



జఫర్‌గఢ్: ఓటరు నమోదు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ ఆంజనేయులు



బచ్చన్నపేట: ఓటు నమోదు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

పడమర కొండకు పోటెత్తిన భక్తులు

జఫర్‌గఢ్: మండల కేంద్రంలోని పడమర కొండపై వెలసిన శ్రీలక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు శనివారం పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రతి ఏటా శ్రావణంలో నెల రోజుల పాటు నిర్వహించే జాతర ప్రారంభం కావడంతో భక్తులు ప్రతి సోమ, శనివారాల్లో ఇక్కడికి చేరుకుని మొక్కులు సమర్పిస్తున్నారు. ఉదయాన్నే వాహనాల్లో వచ్చిన భక్తులు కాలి నడకన కొండపైకి చేరుకుని కోనేరులో స్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకున్నారు. కాగా కొండ దిగువన ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం వద్ద భక్తులకు ఆర్యవైశ్య సంఘం వారు భోజన ప్రసాదం ఏర్పాటు చేశారు.



కొండపై ఉన్న కోనేరు వద్ద భక్తుల సందడి

ఊరూరా ఉత్సవ టికెట్లు..

దేవరుప్పుల : వల్మిడిలో సోమవారం తలపెట్టిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ పునఃప్రతిష్ఠాన ఉత్సవాలకు తోడ్పాటు అందించేలా ఊరూరా ఉత్సవ టికెట్లను భక్తులకు అందిస్తున్నారు. స్వామివారి శాంతి కల్యాణ మహోత్సవంలో పాల్గొనేందుకు దేవరుప్పుల బీఆర్ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో భక్తులు టికెట్లు కొనుగోలు చేశారు.

బీఆర్ఎస్ పార్టీలో పలువురి చేరిక


పాలకుర్తి: పాలకుర్తి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ మేరకు శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో వారికి మంత్రి దయాకర్‌రావు కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఎల్లరాయని తొర్రూరు మాజీ ఎంపీటీసీ చిలువేరు పెద్దపెంటయ్య, పసులాది ఎల్లయ్య, సంగి బాస్కర్, కుమార్, బాబు, సుధీర్, ఎండీ.చాంద్ పాషా, సాబ్ ఉన్నారు. కార్యక్రమంలో పసునూరి నవీన్, ఏనుగుల మైసిరెడ్డి, గోనె మైసిరెడ్డి, పసులాది సోమయ్య ఉన్నారు.



సంక్షిప్త సమాచారం

స్పోర్ట్స్ స్కూల్‌కు రాఘవాపూర్ విద్యార్థిని..

స్టేషన్‌ఘన్‌పూర్: రాఘవాపూర్ గ్రామానికి చెందిన కాసాని మౌనిక-మహేందర్ దంపతుల కుమార్తె కాసాని రిషిత తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపికైనట్లు డీవైఎస్ ఓ గోపాలరావు ప్రకటనలో తెలిపారు. జిల్లా నుంచి ఎంపికైన వారిలో ఘన్‌పూర్ హోలీక్రాస్ స్కూల్‌లో నాలుగో తరగతి చదువుతున్న రిషిత ఒక్కరే అని పేర్కొన్నారు.



కాసాని రిషిత

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో పల్సర్‌బైక్‌ను కారు ఢీకొట్టిన ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన శనివారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. బైక్‌పై నెక్కొండ మండలం దీక్షకుంట తండాకు చెందిన గుగులోత్ విజేందర్ జనగామ నుంచి హనుమకొండ వైపు వెళ్తున్నాడు. కాగా అదే దారిలో వెనుకాల వస్తున్న ఓ కారు సైడ్ నుంచి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అతడు జాతీయ రహదారిపై పడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడ్డ వ్యక్తి పరిస్థితి సీరియస్‌గా ఉండటంతో చికిత్స నిమిత్తం తరలించారు.

పరామర్శ

జనగామ రూరల్: మండలంలోని గానుగుపహడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త బత్తిని బాలారాజు మృతి చెందగా బాధిత కుటుంబాన్ని శనివారం డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పరామర్శించారు. మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ. 20 వేల ఆర్థికసాయం అందజేశారు.

ఇందిరకు ఆ పదవి లేదు

దేవరుప్పుల: గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇన్‌చార్జ్‌గా పరిమితమైన జాటోత్ ఇందిరకు పాలకుర్తి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పదవిలేదని టీడీపీ మండల అధ్యక్షుడు దామెర వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. గత ఐదేళ్లుగా ఏనాడు పాలకుర్తి నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం పాటుపడకుండా మంత్రి దయాకర్‌రావుకు పరోక్షంగా మద్దతుగా పనిచేసిందని ఆరోపించారు. ఇలాంటి క్రమంలో ఇందిర పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హోదాలో బీఆర్ఎస్‌లో చేరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. భిక్షపతి, చిక్కుడు చందర్, చీకటి ఎల్లయ్య పాల్గొన్నారు .

టై, బెల్ట్‌ల అందజేత

జనగామ: పట్టణంలోని వీవర్స్ కాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పూర్వ రీజియన్ చైర్మెన్ శ్రీరామ్ శ్రీనివాస్‌తో కలిసి లయన్స్ క్లబ్ అఫ్ జనగామ మిలీనియం అధ్యక్షుడు కామిని శ్రీనివాస బాబు ఆధ్వర్యంలో శనివారం టై, బెల్ట్‌లను పంపిణీ చేశారు.

పాడె మోసిన ఎమ్మెల్యే రాజయ్య

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని రాఘవాపూర్‌కు చెందిన మాజీ సర్పంచ్, సీనియర్ నాయకుడు గంగుల వాసుదేవ రెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా అతడి మృతిపట్ల స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ప్రగాఢ సంతాపం తెలిపారు. శనివారం రాఘవాపూర్‌లో మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ప్రగాఢ సంతాపం తెలిపారు. అనంతరం అంతిమయాత్రలో మృతుడి పాడెను ఎమ్మెల్యే పాడె మోసి నివాళులర్పించారు.

పండ్ల పంపిణీ

జనగామ రూరల్: జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా జిల్లాలో పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. జనగామ చౌరస్తాలో మాల్యాల హేమ కెక్‌కట్ చేసి కార్యకర్తలకు స్వీట్లు పంచిపెట్టారు. అలాగే ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.